# గోన బుద్ధారెడ్డి

## రంగనాథ రామాయణంపై పరిశోధనలు



సంకలనం

**డా.ఈమని శివనాగిరెడ్డి**

శ్రీరాఘవేంద్ర

# గోన బుద్ధారెడ్డి

**రంగనాథరామాయణంపై పరిశోధనలు**

**Research on Gona Buddhareddy's Ranganatha Ramayana**

**– డా. ఈమని శివనాగిరెడ్డి–స్థపతి**

**Dr. Emani Sivanagi Reddy**

© సంకలనకర్త

**ISBN : 978-93-86040-90-9**

మొదటి ముద్రణ : ఫిబ్రవరి, 2020

డి.టి.పి. : **సోమయాజులు మలపాక,** 95058 91944

**ప్రచురణ, ప్రతులకు :**

**ఎస్.ఆర్. పబ్లికేషన్స్**

డి. ఆర్.ఆర్. వీధి,

ఇన్నర్ రింగ్ రోడ్, (అంబాపురం), విజయవాడ రూరల్ - 520012.

**ఫోన్ :** 94948 75959, 94938 75959, 94928 75959

**బ్రాంచి :**

1-8-104,

అంబేద్కర్ కాలేజీ రోడ్,

చిక్కడపల్లి, హైదరాబాద్ - 500020.

**ఫోన్ :** 90324 28516

---

**శ్రీ రాఘవేంద్ర పబ్లిషర్స్**

11-25-119, మెయిన్ బజారు, విజయవాడ - 1

**ఫోన్** : 0866-2421052, **సెల్** : 98491 81712

మరియు

**ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని పుస్తక కేంద్రాలు**

---

మనవి : ఈ పుస్తకం ఎటువంటి తప్పులు లేకుండా ప్రచురించటానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాము. అయినా అక్కడక్కడ తప్పులు దొర్లి ఉండవచ్చు. అలాంటి దోషాలు మా దృష్టికి తెస్తే, మలి ముద్రణలో సరిచేయగలము. అంతేకాని, ఈ దోషాలకు బాధ్యత వహించజాలము.

# విషయసూచిక


పరిచయం –డా. సంగనభట్ల నరసయ్య 1

గోనవంశం ----డా. ఈమని శివనాగిరెడ్డి 6

గోన బుద్ధారెడ్డి రాజధాని వర్ధమానపురం–డా. ఈమని శివనాగిరెడ్డి 8

గోనవంశీయుల శాసనాలు –డా. ఈమని శివనాగిరెడ్డి 11

వర్ధమానపుర ప్రశస్తి –కుంచకూరి బుచ్చిలింగం 31

గోన బుద్ధారెడ్డి రంగనాథ రామాయణం– వివిధ పరిష్కరణలు
–డా. ఈమని శివనాగిరెడ్డి 33

**అనుబంధం :**

1. ఆంధ్రవిశ్వవిద్యాలయప్రతి–ఆచార్య పింగళి లక్ష్మీకాంతం పీఠిక 41
2. తి.తి.దేవస్థానాల ప్రతి–శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి పరిష్కరించిన రంగనాథ రామాయణం గ్రంథానికి డా. కట్టమంచి రామలింగారెడ్డి పీఠిక 'నివేదన' 58
3. కడప రాయలు & కో వారి రంగనాథ రామాయణం –శ్రీ జనమంచి సుబ్రహ్మణ్యశర్మ పీఠిక 'సమాలోచనము' 65

3**A**. వర్ధమానపురదుర్గము – గోనబుద్ధారెడ్డి
కోన వెంకట్రాయశర్మ 'దుర్గాధిపతులు'–1953 81

4. 'విజ్ఞాన సర్వస్వం– తెలుగు సంస్కృతి' సంపుటంలో రంగనాథ రామాయణంపై శ్రీభూపతి లక్ష్మీనారాయణ వివరణ 86
5. Dr. Yazdani's Early History of the Deccan లో డా.ఎన్.వెంకటరమణయ్య, శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మ రంగనాథ రామాయణంపై ఆంగ్లవివరణ 87
6. 'తెలుగు సంస్కృతి–2'లో శ్రీచింతా వెంకటేశ్వర్లు రంగనాథ రామాయణంపై వివరణ 89
7. ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి – 'తెలుగు సాహిత్యచరిత్ర'లో రంగనాథ రామాయణంపై వివరణ 91
8. రెడ్డిరాజ్యసర్వస్వములో గోనబుద్ధారెడ్డి గురించి బి.ఎన్.శాస్త్రి వివరణ 101

9. ఆర్.గణపతి 'Subordinate Rulers in Medeival Deccan లో
Gona Chiefs & Ranganatha Ramayanam' వివరణ 103
10. డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి : 'ముంగిలి–తెలంగాణా సాహిత్యం'లో
గోనబుద్ధారెడ్డిపై వివరణ 107
11. డా. గంద్రలక్ష్మణరావు : 'తెలుగులో రామాయణం'లో
రంగనాథ రామాయణంపై వివరణ 109
12. ఆవుల చెన్నమ్మపుత్ర శ్రీరామ్‌ఆర్య: 'వర్ధమానపురం (నందివడ్డమాను)
గ్రామ చరిత్ర–సంస్కృతి'లో గోనబుద్ధారెడ్డిపై వివరణ 116
13. డా. వెలమల సిమ్మన్న : 'తెలుగు సాహిత్యచరిత్ర'లో
రంగనాథ రామాయణంపై వివరణ 119
14. ఆచర్య వేటూరి ఆనందమూర్తి : ఆంధ్రసాహిత్యంపై
విష్ణుమతప్రభావములో రంగనాథ రామాయణంపై వివరణ 120
15. డా. ద్యానవల్లి సత్యనారాయణ: వార్తల్లో రాచకొండవైభవంలో
రంగనాథ రామాయణంలో వర్ణనలకు రూపకల్పన 121
16. డా. పి.వి.పరబ్రహ్మశాస్త్రి : 'కాకతీయులు'లో
రంగనాథ రామాయణంపై వివరణ 124
17. డా. సంగనభట్ల నరసయ్య : తెలుగు విశ్వవిద్యాలయ ప్రచురణ :
శ్రీరంగనాథ రామాయణంపై వివరణ 126
18. బి. హనుమారెడ్డి : 'రెడ్డివైభవం'లో గోనబుద్ధారెడ్డిపై వివరణ 133
19. వర్ధమానపురం – చారిత్రక ఆనవాళ్ళు
–డా. ఈమని శివనాగిరెడ్డి, కొండా లక్ష్మీకాంతరెడ్డి 136

## అనుబంధం-1

## ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రతి

# రంగనాథ రామాయణము

### పీఠిక: అచార్య పింగళి లక్ష్మీకాంతం

ఈ రామాయణము రచించిన కవి గోన బుద్దారెడ్డి. తన తండ్రి విట్ఠల ధరణీశుని పేర దీనిని వెలయించి, రంగనాథ రామాయణమని పేరిడెను. ఈ యంశము గ్రంథావతారికలో శిలాశాసనమువలె నుదాహరింప బడియున్నను, ఈ గ్రంథ కర్తృత్వము వివాదగ్రస్తమగుట శోచనీయము. గ్రంథకాల కర్తృత్వాది నిర్ణయమునకు అక్కరకు వచ్చు సాధనములలో గ్రంథస్త నిదర్శనము పరమ సాధనము. గ్రంథాంతర నిదర్శనములు దాని యభావమున అనుమాన ప్రమాణములుగా పర్యాలోచింపదగినవే కాని దానివలె స్వతః ప్రమాణములుగా గ్రహింపదగినవి కావు. ధర్మము నుజ్జగించి కొందరు ఈ రామాయణం రచనా ఖ్యాతిని రంగనాథుడను కవికి దక్కింపజూచుచున్నారు. వాల్మీకి రామాయణమును వాల్మీకియు, భాస్కర రామాయణమును భాస్కరుడును వలె, ఈ రామాయణమును రంగనాథుడు రచించుట చేతనే రంగనాథ రామాయణమను పేరు వచ్చినదని వారి వాదము. ఆ రంగనాథుడు గోన బుద్ధారెడ్డికి కవి యశమును సమకూర్చ దలచి, యవతారికలో నాతని పేరు పెట్టినను, సత్యము దాగదు గనుక రంగనాథుని పేరనే యీ గ్రంథము జగత్ప్రసిద్ధమైనదని వారొక చిత్రమైన యుక్తి చెప్పుదురు. అట్లే కానిచో బుద్ధ రామాయణ మనియో, విట్ఠల రామాయణమనియో పేరుండవలెనుగాని, రంగనాథ రామాయణమనియో పేరుండవలెనుగాని, రంగనాధరామాయణమను పేరెట్లు పొసగునని యెదురు సవాలు వేయుదురు. “ఎవరయా ఈ రంగనాథుడు” అని ప్రశ్నింతు మేని, యాతనిని పేర్కొన్న కొన్ని యైతిహ్యములను లక్షణ గ్రంథములను చూసి, యా రంగనాథుడే యీ రామాయణకర్తయని బోడితలకును మోకాలికిని ముడిపెట్టుదురు. రంగనాథుడను నొక కవి ఆంధ్ర కవిలోకమున నుండవచ్చును. అతడే యీ రామాయణకర్త

యనుట ఎట్లు? ఏ లాక్షణికుడేని యీ రామాయణము రంగనాధునిదేయని యుదాహరించి యుండవచ్చును. ఆ లాక్షణికు డెప్పటివాడు? అతనికి గల చారిత్రకజ్ఞాన మెంతటిది? అసలు లాక్షణికులు లక్ష్య సంగ్రహపరాయణులే కాని చరిత్ర పరిశోధకులు కారు. వారికా పరిశోధనతో ప్రసక్తిలేదు. బహుగ్రంథ పరిశీలకుడని పేరు వడసిన అప్పకవియే కదా? అగుచో ప్రత్యక్షముగా గోచరించు నాధారముల పురస్కరించుకొని యీ పేరు సమర్థింప జూడవలెను గాని, వానిని త్రోసిపుచ్చి సత్యమునకు దూరము తొలగిపోనేల? ఈ గ్రంథము బుద్ధ భూవిభుడు రచించెను; తన తండ్రి విట్ఠలుని ప్రఖ్యాతము చేసెను. గ్రంధమున గోచరించు నాధారము లివి. తండ్రిపేర ప్రఖ్యాతము సేయుట యనగా అతని పేర రామాయణమును పిలుచుట. ఈ యర్థమే యా తండ్రి కొడుకుల యిరువురి మనస్సు లందును కలదని యీ క్రింది పంక్తులు ఘోషించుచున్నవి.

"భూమిం గవీంద్రులు బుధులను మెచ్చ
రామాయణంబు పురాణమార్గమనం
దప్పక నా పేరఁ దగ నంధ్రభాషఁ
జెప్పి ప్రఖ్యాతంబు సేయింపు ముర్వి"
"పని పూని యురిగండ భైరవు పేర
ఘను పేర మీసగండని పేర
లలిత నిర్మల గుణాలంకారు పేర
నలఘు నిశ్చల దయాయత బుద్ధి పేర
నారితత కృతి పేర నతిపేణ్యు పేర
మాతండ్రి విట్ఠలక్ష్మాపాలు పేర"
..................................
.................... శ్రీరాము చరిత మొప్పఁ జెప్పెద"

ఈ యర్థమున దీనికి విట్ఠల రామాయణమనియో విట్ఠలనాథ రామాయణమనియో పేరుండదగును. అటుల లేదు రంగనాథ రామాయణమని యున్నది. ఇటులున్నను విట్ఠలు వెలయించుటయే యగునేమో మన మాలోచింపవలయును. అగుననియే యొక యూహచే నాకు తోచుచున్నది. విట్ఠలుని పూర్తిపేరు "పాండురంగ విట్ఠలనాథు"డై యుండవచ్చును. (విట్ఠలుడనునది పండరి పురములో వెలసిన విట్ఠలనాథుని పేరు గనుక). దీనిలో ఉచ్చారణ సౌలభ్యముగల "రంగనాథు"యను ఏకదేశమును రామాయణ శబ్దమునకు లగించి కవి, "రంగనాథ రామాయణము" అని కర్ణపేయమైన పేరు పెట్టి

## అనుబంధం-2

## తి.తి.దేవస్థానములప్రతి

# రంగనాథ రామాయణము

## పీఠిక: డా. కట్టమంచి రామలింగారెడ్డి

డా. కట్టమంచి రామలింగారెడ్డి, **శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారి సంపూర్ణ గ్రంథావళి; రంగనాథరామాయణము-గ్రంథకర్త-గోన బుద్ధారెడ్డి**, పరిష్కర్త: శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, ప్రచురణ: శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రి వాఙ్మయపీఠం,తి.తి.దేవస్థానములు, తిరుపతి, 1942, పునర్ముద్రణ,2015, పేజీలు: (XLi-XLViii) అనుబంధ పీఠిక: కొన్ని మీమాంసలు' అన్న నివేదనలో ఇలా పేర్కొన్నారు."నా యెక్క ప్రథమకర్తవ్యము వందనసమర్పణము. ముఖ్యముగావేటూరి ప్రభాకరశాస్త్రికిని, పింగళి లక్ష్మీకాంతమునకును, మల్లంపల్లి సోమశేఖరశర్మకును. శ్రీ శాస్త్రిగారు, సమకాలికాంధ్రలోకోత్తరులలో నొక్కరు. పాండిత్యము, పరిశోధన, విమర్శనము అను నీ మూటియందును బ్రగల్భులు. అతఁడీ రామాయణ సంపాదక కార్యమునను, ముద్రణమునను జేసిన విద్యాకైంకర్యము వర్ణనాతీతము, లక్ష్మీకాంతమునకు వచ్చిన శ్రమ నా వలన. శాస్త్రిగారి యనారోగ్యముకతన బీఠికా కర్తృత్వభారము నాపైఁబడెను. నాయొక్క యనారోగ్యముకతన అది లక్ష్మీకాంతమును జెందెను. భాషయందును, నా యందును గల యభిమానముచేత నతడీ భారమును వహించుట కంగీకరించి యెంతో చక్కఁగా నిర్వహించెను. దానికిఁ బాఠకలోకమే ప్రమాణము. ఆతని పీఠికయే ప్రధానము. నా యీ చిన్ని వ్యాసము దాని యనుబంధము. లక్ష్మీకాంతము, ఆ పీఠికాస్వరూపమును గూర్చి, నాతోఁ మెక్కు ఎక్కుమారులు సంప్రదించి, మొత్తముమీఁద నా యభిప్రాయాను సారముగాఁ దనపరేంగిత జ్ఞానశక్తికిని స్వీయాభిప్రాయ ములకును దీటుగ దానిని రచించి నా కృతజ్ఞతకుఁ బాత్రుఁడాయెను. ఇట్లనుటచే నాతని పీఠికకు నా వాక్కు మూలమనుట కాదు. విషయములు, భావములు, యోజనలు, పెక్కులు వానివ. నావి కొన్ని సూచనలు మాత్రమ. ఒక వ్యక్తి యింకొకవ్యక్తిని సంపూర్ణముగఁ బ్రతిఫలింపఁ జేయుట యసాధ్యమైనయోగము. కొన్ని చిల్లర విషయములలో వ్యత్యాసము లుండుట యనివార్యము. అయినను లక్ష్మీకాంతుని యీ పీఠికారచన యొక యద్భుతమైన కళ. గోనబుద్ధారెడ్డిని గూర్చిన చరిత్రాంశములను బరిశోధించి నాకుఁ దెలిపినవాఁడు సోమశేఖరుఁడు. నా కీ విషయముననుండు జ్ఞానమునకు నాతఁడే గురువు.

ఈ యనుబంధములో నేనుగొన్ని వివాద్యాంశములను నివేదించుచున్నాను. సిద్ధాంతములు నా వలనఁగాదు. ఆ పనికిఁబూనుకొని నిర్ణయముల జేయవలసిన వారు విజ్ఞానవిధానములలో సమర్థులైన పండితులు.

**1. గ్రంథకర్తృత్వము:–** రంగనాథుండను నొక కృత్రిమపురుషునికిఁ గొందఱీ గ్రంథ కర్తృత్వము నారోపించియున్నారు. ఈ విషయమై లక్ష్మీకాంతము చెప్పిన దానికంటె నేనెక్కువ చెప్పలేను. చెప్పఁదగినదియులేదు. కాని, హిందూసంఘములోని జాతిమతాది వైషమ్యజనితభావములు, ఇట్టి కల్పనలకు నెంతమాత్రము ప్రేరేపకములో విచారింపన గును. ఈ సందర్భమునఁ గొన్ని సంగతులు విచార్యములు.

1. అప్పకవి, తన లక్షణగ్రంథములో, బ్రాహ్మణుడుతప్ప నితరుండు కవి కానేరఁ డని జన్మనిరోధము కల్పించి యుండుట. బ్రాహ్మణులెల్లరు కవులు గాక పోవచ్చును. కవులెల్లరు బ్రాహ్మణులుగాఁబుట్టియే తీరవలయును!

2. ఎక్కువజాతివాఁడు తక్కువజాతివానిని స్తుతింపఁగూడదుగదా! బ్రాహ్మణులు సరిసమాన నమస్కారములు, అనులోములకుఁజేయఁజాలరు –అనఁగా నాచారము రీతిని. ఇదియేగదా కారణము, బ్రాహ్మణకవులు, శూద్రకవులను సకృత్తుగాఁదప్ప స్తుతింప కుండుటకు.

3. పాల్కురికి సోమనాథుఁడు మొదలైన యుత్తమకవులకు స్తుతి పాఠములలోఁ బేరులేకుండుటకు మతభేదముతప్ప, వేఱు హేతువులున్నవా? కవిత్రయములో దులఁ దూఁగఁదగిన వారెవ్వరనిన, నన్నెచోడునిజెప్పి మరీయొకరి నెన్నవలయును. అట్టి నన్నెచోడుఁడు మన కవులయొక్క పూర్వకవి స్తుతులలో నిర్నాముండుగదా? ఈ వింత, యాతని సాహిత్యమందలి యనాదరణచే సంభవించినదా, మత భేదము వలననా?

4. నిర్నాములమాట యట్లుండనిండు. దుర్నామప్రయత్నములు లేక పోయెనా? ధూర్జటియొక్క కవితామాధుర్యమునకు ఉత్పత్తిస్థానము "సుకుమార వారవనితాధర పాన"మఁట? "రామరాజవిభూషణ రత్నఖచితచారుమస్త కలాపాపహారి" యట, అయ్యలరాజు రామభద్రుఁడు.

5. అసూయాది వైషమ్యములఁ బ్రభవింపఁజేయుటలోను, బ్రబలింపఁ జేయుటలోను మతభేదమువంటిదే జాతిభేదము. కొన్ని దృష్టాంతములు చూడండు:– ఆముక్తమాల్యద కృష్ణదేవరాయకృతమని ప్రత్యక్షప్రమాణముండఁగా గూఢవాదములచే అల్లసాని పెద్దనదని ప్రచురించుట, చిన్నయసూరి తన బాలవ్యాకరణసూత్రములను కృష్ణమూర్తి కారికలనుండి దొంగిలించినాఁడనుట మొదలైనవి.

సిద్ధాంతనిర్ణయములోఁ బ్రత్యక్షప్రమాణములకుండు ప్రాధాన్య బరోక్ష ముల కిచ్చుట

## అనుబంధం-7

# ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి - తెలుగు సాహిత్యచరిత్రలో రంగనాథ రామాయణంపై వివరణ

ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి **తెలుగు సాహిత్య చరిత్ర ప్రథమభాగము** (రమణశ్రీ ప్రచురణ, విశాఖపట్టణం, 1991, పే. 355-378)లో గోనబుద్ధారెడ్డి, **రంగనాథ రామాయణ** కర్తృత్వము, గ్రంథనామము, లాక్షణిక నిర్దేశము, రంగనాథస్తుతి, భాస్కర, రంగనాథులకు సంబంధించిన కథ, టేకుమళ్ళ రంగశాయి కథనము, శైలీసామ్యము, కాలము, ఆంధ్రీ కరణము, అవాల్మీక వృత్తాంతము, లక్ష్మణ రేఖా వృత్తాంతము, సులోచనా వృత్తాంతము, కాలనేమి వృత్తాంతము, కాచరెడ్డి, విట్టలరెడ్డి అనే ఉపశీర్షికల్లో గ్రంథ నిశిత పరిశీలన అనంతరం ఆయన అభిప్రాయాలను వెలిబుచ్చుతూ **రంగనాథ రామాయణాన్ని** గోనబుద్ధారెడ్డి రచించాడని పేర్కొన్నారు. కొర్లపాటి గారి క్లుప్త వివరణను పాఠకులకోసం యథాతథంగా కింద ఇవ్వటమైనది.

“గోనబుద్ధారెడ్డి కృతి **పూర్వరామాయణము**, ద్విపదకావ్యము. **ఉత్తర రామాయణము** గోనబుద్ధారెడ్డి కుమారులు కాచరెడ్డి, విట్టలరెడ్డి అను జంటకవుల కృతి. అది కూడ ద్విపదకావ్యము. వీరు రచించినట్లు గ్రంథస్థనిదర్శనములు కల **ద్విపద రామాయణము**నకు **రంగనాథరామాయణ**మను గ్రంథనామము కలదు. అందువలన **రంగనాథ రామాయణకర్తృత్వము** మహావివాదగ్రస్థ విషయమైనది.

## కర్తృత్వము

**రంగనాథరామాయణము** రంగనాథకృతమనుటకు ఆరు సాధనములు కలవు. 1. గ్రంథనామము, 2. లాక్షణిక నిర్దేశము, 3. రంగనాథస్తుతి, 4. భాస్కర, రంగనాథులకు సంబంధించిన కథ, 5. టేకుమళ్ళ రంగశాయి కథనము, 6. శైలీ సామ్యము.

1. గ్రంథనామము: కవులు పెట్టిన గ్రంథనామము కాదుగాని, కాలక్రమము నందు “రంగనాథ రామాయణము” అను గ్రంథనామము కలిగినది. వాల్మీకి రామాయణము, భాస్కర రామాయణము మొదలైన గ్రంథనామములను కవులు పెట్టిన గ్రంథనామములు కావు. కాలక్రమమునందు కలిగినవియే. మొల్ల రామయణమునందు మాత్రము “మొల్ల రామాయణము” అను గ్రంథనామము కలదు. (25వచపీ.) రంగనాథ రామాయణమును “రంగనాథ రామాయణము” అను గ్రంథనామము” లేదు. ఆయినను వాల్మీకి

రామాయణము వాల్మీకి కృతము, భాస్కర రామాయణము భాస్కర కృతము వలె రంగనాథ రామాయణము రంగనాథ కృతము అనవచ్చును. కాని వాల్మీకి రామాయణము నందు వాల్మీకి రచించినట్లు, భాస్కర రామాయణమునందు భాస్కరుడు రచించినట్లు కలదు. అట్లు రంగనాథ రామాయణమునందు రంగనాథుడు రచించినట్లు లేదు సరికదా, బుద్ధభూవిభుడు, కాచవిట్ఠల భూపతులు రచించినట్లు కలదు. కాబట్టి రంగనాథ రామాయణము రంగనాథ కృతమనుటకు కాలక్రమసంక్రాంతమైన గ్రంథనామము నిర్ధారకసాధనము కాదు.

కాలక్రమ సంక్రాంతమైన గ్రంథనామమునకు స్వారస్యకల్పనము వ్యర్థము. బుద్ధభూవిభుని తండ్రి విటలనృపాలుడు రామాయణమును తనపేరఁ జెప్పుమన్నట్లు అవతారికలోను, అట్లు బుద్ధభూవిభుడు చెప్పినట్లు కాండాంతద్విపదలలోను కలదు. కాబట్టి "విట్టలనృపాలుని పూర్తిపేరు పాండురంగ విట్టల నాథుడు, రంగనాథుడు నామైకదేశ గ్రహణము" అనుట స్వారస్యకల్పనము. పాండురంగ విట్టలనాథుడు పుండరీకక్షేత్రదైవము. రంగనాథుడు శ్రీరంగక్షేత్రదైవము. ఒక క్షేత్రదైవమునకు నామైకదేశగ్రహణము మఱొక క్షేత్రదైవమునకు నామమగునట్లు కాదు. అంతేకాదు. పేరఁజెప్పుట అనగా గ్రంథమునకు పేరు పెట్టుట కాదు, అంకిత మిచ్చుట. కందనామాత్యునికి అంకితమైన మడికి సింగన భాగవతదశమస్కంధములోని కాండాంతద్విపదలు కందనామాత్యుని పేర, శ్రీశైల మల్లికార్జున దేవునకు అంకితమైన గౌరవ నవనాథ చరిత్రములోని ఆశ్వాసాంతద్విపదులు శ్రీశైల మల్లికార్జున దేవుని పేర కలవు. కాఁబట్టి విట్టలధరణీకు పేర కాండాతద్విపదులు కల రంగనాథ రామాయణము బుద్ధభూవిభుని తండ్రి విట్టలక్ష్మాపాలునికి అంకితము.

**2. లాక్షణిక నిర్దేశము:** పదునారవ శతాబ్ది ఉత్తరార్ధములోని లింగమమంచి తిమ్మకవి సులక్షణ సారమందు "రంగనాథరామాయణము" అని కలదు (20ప). పదునేడవ శతాబ్ది పూర్వార్ధములోని ముద్దరాజు రామన కవిసంజీవనియందు "రామాయణము ద్విపద, రంగనాథుఁడు" అని కలదు. (108ప. 1త) అదే శతాబి మధ్యకాలములోని కాకునూరి అప్పకవి ఆంధ్రశబ్ద చింతామణియందు (అప్పకవీయము) ''రంగనాధుని రామాయణమునందు" అని కలదు.(161; 248ప, 3ఆ). అదే శతాబ్ది ఉత్తరార్ధము తొలిభాగములోని గణపవరపు వెంకటకవి ఆంధ్రప్రయోగ రత్నాకరమునందు "రంగనాధుని ద్విపద" అని కలదు. తుదిభాగములోని పొత్తపై వెంకటరమణకవి లక్షణశిరోమణియందు "అచ్చువెల్లి రంగన్నగారు రామాయణము ద్విపద; అచ్చువెల్లి రంగనాథుఁడు రామాయణము ద్విపద" అని కలదు. (39, 221ప. అ.) ఆ ద్విపదపంక్తులు రంగనాథ రామాయణము నందు కలవు. కాఁబట్టి రంగనాథరామాయణము రంగనాథకృతమనుటకు లాక్షణిక నిర్దేశము సాధనము.

# అనుబంధం-11

# డా.గంద్రలక్ష్మణరావు : 'తెలుగులో రామాయణం'లో రంగనాథ రామాయణంపై వివరణ

నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు అకాడెమీ ప్రచురించిన లఘు గ్రంథం **తెలుగులో రామాయణం**లో డా. గంద్రలక్ష్మణరావు రంగనాథ రామాయణం గురించి ఇలా రాశారు.

'తెలుగులో వెలువడిన రామాయణములలో ఇది మొదటిది. క్రీ.శ.1240 ప్రాంతమున వెలువడినట్లు పరిశోధనలలో తేలిన విషయం. ఈ రామాయణము రచించిన వారి గురించి కూడా అనేక వివాదములు తలెత్తినవి. కాని కావ్యములోని అంశములను, ఆ కాలములో లభించిన శాసనములను పరిశీలించి రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ, మల్లంపల్లి సోమశేఖరశర్మ మొదలైన వారు రంగనాథ రామాయణము గోనబుద్ధారెడ్డి రచించినదని స్పష్టం చేశారు. రంగనాథుడు అతని తండ్రిపేరు. విట్ఠల రంగనాథుడు తండ్రి పేరుపై కుమారుడు రచించాడని, విట్ఠల రంగనాథుడు అనే పేరుకు బదులుగా సంక్షిప్తంగా రంగనాథ అని పేరు పెట్టి ఉంటారని అనేక చర్చల ద్వారా స్పష్టం చేశారు.

ఆతతకృతి పేర అతిపుణ్యుపేర
మాతండ్రి విట్టల క్ష్మానాథు పేర
............................ శ్రీరాము చరిత
మొప్పజెప్పెద............ అని బుద్ధారెడ్డి తానే తనతండ్రి పేర చెపుతున్నానని తెలిపినాడు. అవతారికలో వారి వంశవృక్షాన్ని గుఇంచి గోన కాటభూపతి – రుద్రభూపతి– బుద్ధభూపతి–విట్ఠలుడు – బుద్ధభూపతి (రామాయణ కర్త) మూడునాలుగు తరాల వివరాలందించారు.

13వ శతాబ్దానికి చెందినవిగా భావింపబడుతున్న బూదపూరు, రాయచూరు శాసనములలో పేర్కొన్న అంశాలను పరిశీలించి ఆచార్య పింగళి లక్ష్మీకాంతముగారు ఈ రచన గోనబుద్ధారెడ్డి రచించినదేనని నిర్ధారణ చేసినారు. కాకతీయుల కాలములో సామంతరాజులుగా పూర్వనిజాము రాష్ట్రములోని రాయచూరు ప్రాంతము నేలినట్లు శాసనముల వలన తెలుస్తున్నది. క్ష్మానాథుడు అని భూవిభుడు అని తమ పేర్లకు, తమ

తండ్రి పేర్లకు వాడిన విశేషణాలను బట్టి వీరు రాచకుటుంబాల వారని, రాజ్యపరిపాలన చేసినవారని తెలియుచున్నది.

ఈ రామాయణము పూర్వోత్తర కాండలతో సమగ్రంగా ఉన్నది. అయితే పూర్వ భాగము గోనబుద్ధారెడ్డి రచించినాడు. ఉత్తరభాగము తన కుమారులైన గోన కాచభూపతి, గోన విట్ఠల భూపతి అనే వారు రచించినట్లు ఆశ్వాసాంత గద్యలవల్ల తెలియవస్తున్నది.

భూసుతుండగు గోనబుద్ధభూవిభుని
సూనులుదారులు సుగుణ భూషణులు
ఘనుడు మీసరగండ కాచభూవిభుడు
విశ్రుత పుణ్యుండు విట్టభూపతియు
రచియించిరుత్తర రామాయణంబు
రుచిరమై సత్యమై రూఢి పెంపెసగ
నాచక్రవాళ శైలావని యందు
నాచంద్ర తారారమై యొప్పుగాక. (ఉత్తర కాండము కాండాంతము)

ఈవిధంగా తండ్రి గోనబుద్ధారెడ్డి, తనయులు గోనకాచభూపతి, గోన విట్ఠలభూపతి అనువారలచే రామాయణము పూర్తిగా రచింపబడినది. సాధారణంగా రామాయణం అనగానే అయోధ్యను పరిపాలిస్తున్న దశరథమహారాజు మొదలుకొని, రాముడు రావణాసురుని చంపి సీతను కొనివచ్చి పట్టాభిషేకము జరుపుకొనుటవరకు అని ప్రచారంలో ఉన్న విషయం. కాని తరువాత సీతను అడవికి పంపించుట, లవకుశుల జన్మము, వారు రాముని అశ్వమేధాశ్వమును పట్టుకొనుట, శ్రీరామునితో తలపడుట సీత భూమాతలో కలిసిపోవుట, శ్రీరాముడు కుమారులకు రాజ్యపట్టాభిషేకము చేసి తనువు చాలించుట ఉత్తరకాండము. ఈ కాండము కూడ రచించుట వలన రామావతారమును సమగ్రముగా కూర్చిన ఘనత వీరికి దక్కినది. తండ్రి కుమారులు రాయడం వలన పూర్వోత్తరభాగాల రచనలో కొంత కాలం గడిచినప్పటికీ పూర్తి రామాయణం కావడం విశేషం.

ఈ కారణంగా దీని పూర్తి రచన క్రీ.శ. 1240 నుండి 1280ల మధ్యకాలంగా భావించవచ్చును. ఈ రామాయణం ద్విపద రూపంతో రచించబడింది. ఇది దేశి ఛందము. ఈ రచనకు ముందు తెలుగులో నన్నయ మార్గ పద్ధతిలో మహాభారత రచనచేసినాడు. కాని ఆ వెనువెంటనే పాల్కురికి సోమన ద్విపదలో బసవపురాణం రచించాడు. ఇది శైవమత ప్రాశస్త్యాన్ని తెలిపే రచన. సామాన్యులకు దగ్గరగా చేరాలనే ఉద్దేశంలో పాల్కురికి సోమన ద్విపద ఛందస్సు నెంచుకొని బసవపురాణం రచించాడు. పండితులు, రాజులు

# అనుబంధం-17
## డా.సంగనభట్ల నరసయ్య : తెలుగు విశ్వవిద్యాలయ ప్రచురణ : శ్రీరంగనాథ రామాయణంపై వివరణ

గోన బుద్ధభూపతి, గోన కాచభూపతి, గోన విట్ఠల భూపతి కర్తలుగా డా. సంగనభట్ల నరసయ్య పరిష్కరణలో 2016వసం॥లో తెలుగు విశ్వవిద్యాలయం వెలువరించిన **శ్రీరంగనాథ రామాయణం**లో కింది వివరాలున్నాయి.

**'బాలకాండములో** కథాప్రారంభము, దశరథుఁడు మంత్రులతోఁ బుత్రకామేష్టి సేయ నాలోచించుట, ఋష్యశృంగుండు వారాంగనలం దగిలి రోమపాదుని యింటికి వచ్చుట, దశరథుఁడు యాగదీక్ష వహించుట, దశరథునకు యజ్ఞపురుషుఁడు దివ్యపాయసమిచ్చుట, శ్రీరామావతారము, కౌశికుఁడు యజ్ఞరక్షణార్థమై దశరథునితో రామునిం బంపుమనుట, కాశికునితోడ రామలక్ష్మణులఁ బంపుట, విశ్వామిత్రుఁడు రామునకుం దాటకాజననము దెలుపుట, శ్రీరాములకు భృశాశ్వసంతానములైన యస్త్రశస్త్రములనిచ్చుట, శ్రీ రాములకుఁ గౌశికుండు ఆశ్రమాదుల నెఱిగించుట, రాముని మిథిలానగరమునకుం బోవ మునులు ప్రేరేపించుట, విశ్వామిత్రుఁడు తన వంశక్రమంబు దెలుపుట, కౌశికుఁడు కుమారస్వామి జననము దెలుపుట, శ్రీరాముఁడు సగరుల వృత్తాంతమును దెల్పుమనుట, అంశుఁమంతుడుఁ అధ్వరాశ్వముం దెచ్చుట, భగీరథుఁ డు గంగను దెచ్చుట, దేవత లమృతంబు వడయుట, సుమతి యనురాజు విశ్వామిత్రుని నెదుర్కొనుట, గౌతముం డహల్యకు శాపమిచ్చుట, శతానందుండు విశ్వామిత్రు ప్రభావంబుం దెల్పుట, కౌశికుండు ఈశ్వరునిచేత నస్త్రాదులు వడసి వసిష్ఠునితోఁ బోరుట, త్రిశంకునికై కౌశికుండు యజ్ఞంబుచేయ నారంభించుట, అంబరీషుడు యజ్ఞపశువుగా శునశ్శేపునిం గొనిపోవుట, విశ్వామిత్రుండు మేనకను గూడుట, జనకుండు శివుని చాప మెఱిగించుట, శ్రీరాముఁడు శివునివిల్లు విఱచుట, దశరథుడు మిథిలకుం బోవుట, వసిష్ఠుండు యవనాశ్వుని వృత్తాంతముం దెల్పుట, శతానందుండు జనకుని వంశక్రమంబు దెల్పుట, దాశరథుల నలంకరించుట, శ్రీ సీతారామకల్యాణము, పరశురాముఁడు శ్రీరాము నెదుర్కొని భంగపడుట, దశరథుడు పుత్రులం దోడ్కొని అయోధ్య కేగుట,

**అయోధ్యాకాండములో** దశరథుడు వసిష్ఠాదులతో రామునకుం బట్టముగట్ట నాలోచించుట, మంథర కైకకు దురుక్తులు బోధించుట, దశరథుండు కైక యింటికిఁ బోవుట, కైక తన కిచ్చినవరముల నడుగుట, కైకయింటికి దశరథుని బిల్వ సుమంత్రుండు పోవుట, శ్రీరాములు కైకయింటిలో నున్న దశరధునిం బొడగాంచుట, కౌసల్య ప్రలాపించుట, శ్రీరాములు కౌసల్యకు నీతిం దెల్పుట, సీతతో రాజ్యాభిషేకభంగ యెఱింగించుట, సీత వచ్చుటకు శ్రీరాములు సమ్మతించుట, శ్రీరాములు త్రిజటాఖ్యునకు గోవుల నిచ్చుట, శ్రీరాములు సీతాలక్ష్మణసమేతుఁడై దశరథుని యొద్దకు వచ్చుట, వసిష్ఠుడు కైకతో కఠినోక్తు లాడుట, కౌసల్య సీతకుం బతి ధర్మముం దెల్పుట, దశరథుఁడు రథము నిల్పుమని సుమంత్రునిం బిలుచుట,శ్రీరాములు గుహునిం జూచుట, సుమంత్రుడు అయోధ్యకు రథముం దెచ్చుట, దశరథుఁడు కౌసల్యకుం దనశాపముం దెల్పుట, దశరథుఁ డు యజ్ఞదత్తుని జూచి చింతించుట, దశరథుఁడు ప్రాణముల విడుచుట, భరతుఁ డయోధ్యకు వచ్చుట, భరతుఁడు కౌసల్య యొద్దకుం బోవుట, భరతుఁడు రాముని యొద్దకుం బోవుట, భరతుఁడు భరద్వాజాశ్రమంబుం జేరుట, భరతుఁడు మునివేషధారులైన రామలక్ష్మణులం బొడగాంచుట, దశరథుని మృతి రామలక్ష్మణు లెఱుంగుట, జాబాలి యనుముని శ్రీరామునకు నీతిం దెల్పుట,

**అరణ్యకాండములో** శ్రీరాముఁడు దండకారణ్యమునకు బోవుట, శ్రీరాముఁడు శరభంగాశ్ర మంబుం జేరుట, శ్రీరాముఁడు అగస్త్యులం గాంచుట, సౌమిత్రి ఖడ్గముంగొనుట, మునులు జంబుని తపః ప్రభావంబు దెల్పుట, శూర్పణఖ రామునిం జూచి మోహించు, ఖరుఁడు సేనం బంపుట, ఖరుని సేనలు రాము నెదుర్కొనుట, శ్రీరామునితో ఖరదూషణులు పోరుట, ఖరుండు శ్రీరాముల నెదుర్చుట, శూర్పణఖ శ్రీరాముల రూపాతిశయమం దెల్పుట, మారీచుఁడు శ్రీరాముని ప్రభావముం దెల్పుట, మారీచుండు మాయామృగరూపధారియై వచ్చుట, మాయామృగము రామునిచేఁ గూలుట, రావణుండు భిక్షుక వేషధారియై సీతాదేవి యొద్ద కేతెంచుట, జూనకి శోకించుట, రావణునితో జటాయువు పోరుట, జనకజను అశోకవనమునం దుంచుట, శ్రీరాముండు ప్రలాపించుట, లక్ష్మణుండు రాముని శాంతపలుచుట, జటాయువునకు అగ్ని సంస్కారము చేయుట, రామలక్ష్మణులు శబరినిం గాంచుట, శ్రీరాముండు ఋశ్యమూకమును జూచి హర్షించుట.

**కిష్కింధకాండములో** శ్రీరాముల వద్దకు హనుమంతుడు వచ్చుట, హనుమంతుండు తన జన్మ ప్రకార మెఱంగించుట, సుగ్రీవుండు జనకజ తొడవులిచ్చుట, వాలి మాయావితో యుద్ధము చేయుట, వాలిదుందుభుల యుద్ధము, వాలి సుగ్రీవులు పోరుట, తార

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Gona+Buddha+Reddy**

* * *